ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

సోమవారం 19, జూన్ 2023

రేపు అంబర్ పేటలో విద్యాదినోత్సవం..

విద్యార్థులకు మోటీవేషన్ క్లాసులు

ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 19:
తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రేపు మంగళవారం అంబర్ పేటలో విద్యాదినోత్సవం విజయోత్సవాలు నిర్వహించనున్నారు. రేపు ఉదయం 9 గంటలకు అంబర్ పేటలోని మహారాణ ప్రతాప్ ఫంక్షన్ హాల్లో నిర్వహించే వేడుకలు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా ఇయ్యాల్టి న్యూస్ ప్రతినిధితో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మాట్లాడారు. గత తొమ్మిదేళ్లలో విద్యారంగంలో రాష్ట్రం సాధించిన విజయాలను తెలియజేయడంతో పాటు పలు పాఠశాలకు చెందిన రెండు వేల మంది విద్యార్థులకు ప్రముఖ విద్యావేత్తలచే మోటివేషన్ క్లాసులు నిర్వహిస్తున్నామని చెప్పారు.

రైతన్నలకు గుడ్ న్యూస్... ఈ నెల 26 నుంచి రైతుబంధు నిధులు

2

తెలంగాణలో జూన్ 22న 'ఇంటింటికీ బీజేపీ'..

2

మళ్లీ గెలిచేది మనమే... అందులో డౌట్ లేదు

తుమ్మలూరులో హరితోత్సవంలో సీఎం కేసీఆర్

2

ఖాద్రీబాగ్ లో కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్‌తో కలసి సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ఖాద్రీబాగ్‌లో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు కాలేరు వెంకటేశ్

జెట్ స్పీడ్‌తో డెవలప్‌మెంట్...

- తాజాగా ఎమ్మెల్యే కోటాలో రూ.30 కోట్ల నిధుల వరద
- నియోజకవర్గ వ్యాప్తంగా పనుల జోరు
- ఇయ్యాల ఒక్క రోజే అక్షరాల రూ.కోటి 10 లక్షల పనులు
- కాచిగూడ , గోల్నాక డివిజన్లలో అభివృద్ధి పనులు
- ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 19:
అంబర్ పేట నియోజకవర్గం డెవలప్‌మెంట్ విషయంలో జెట్ స్పీడుతో దూసకుపోతోంది. నియోజకవర్గ వ్యాప్తంగా అంబర్ పేట, గోల్నాక, బాగ్‌అంబర్ పేట, నల్లకుంట, కాచిగూడ తదితర డివిజన్లలో ప్రతి ప్రతి రోజూ రూ. కోట్లాది వ్యయంతో పలు అభివృద్ధి పనులు ప్రారంభమవుతున్నాయి. తాజాగా ఇయ్యాల గోల్నాక డివిజన్ ఖాద్రీబాగ్‌లో రూ.38 లక్షల అంచనా వ్యయంతో కొత్త సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. కాచిగూడ డివిజన్ కాశీరామ్ జీరాలో రూ.50లక్షలు , పర్వదీశ్ బాగ్ లో రూ.22 లక్షలతో సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ కన్నె ఉమారమేశ్ యాదవ్ తో కలసి సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు

కాచిగూడ కాశీరామ్ జీరాలో కార్పొరేటర్ కన్నె ఉమారమేశ్ యాదవ్‌తో కలసి సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అనంతరం ఆయా బస్తీ వాసులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నియోజకవర్గంలో ఇక నుంచి జోరుగా అభివృద్ధి పనులు జరుగనున్నాయ న్నారు. తాజాగా నియోజకవర్గానికి ఎమ్మెల్యే కోటాకు రూ.30 కోట్ల నిధులు మంజూరైయ్యా యని తెలిపారు. ఇందులో రూ.12 కోట్లు 54 ప్రాంతాల్లో సీసీ రోడ్లకు కాగా... మరో రూ.18 కోట్లు 99 ప్రాంతాల్లో సీవరేజీ, మంచినీటి పైప్ లైన్ల ఏర్పాటుకు మంజూరు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. నియోజక వర్గంలోని ప్రతి డివిజన్‌లో బీటీ, సీసీ, వీడీసీసీ రోడ్డు పనులను చేపడుతున్నట్లు చెప్పారు. కొన్ని కోట్లు ఖర్చుపెట్టి బస్తీలు, కాలనీల్లో రోడ్లను నిర్మిస్తున్నామని తెలిపారు. రోడ్లతో పాటు మంచినీరు, డ్రైనేజీ, వర్షపు నీటి పైప్‌లైన్ పనులను కూడా ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.

ఆయా బస్తీలు, కాలనీల్లో నిర్మిస్తున్న రోడ్లను నాణ్యతతో ఏర్పాటు చేయాలని, ఈ విష యంలో బస్తీ, కాలనీ ప్రజలు కూడా రోడ్డు పనులను పరిశీలించాలన్నారు. నాణ్యత లేకుంటే కాంట్రాక్టర్లను నిలదీయా లని చెప్పారు. అధికారులు కూడా ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తూ నాణ్యతతో జరిగేలా చూడాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో పలు శాఖల అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, స్థానిక బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి అందిద్దాం

అంబర్‌పేట హరితోత్సవంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 19:
రాష్ట్రం ఏర్పాటైన తొలినాళ్లలోనే తీసుకున్న అత్యంత ప్రధానమైన పథకాల్లో తెలంగాణకు హరితహారం ఒకటని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. భవిష్యత్ తరాలకు ఆస్తులు పంచడం కన్నా స్వచ్ఛమైన గాలిని, నివాస యోగ్య మైన ప్రకృతి పరిసరాలను అందించాలనే గొప్ప సంకల్పమే హరితహారానికి పునాదన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఇయ్యాల బాగ్‌అంబర్ పేటలోని నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో నిర్వహించిన

బాగ్ అంబర్ పేటలో హరితోత్సవంలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

"తెలంగాణ హరితోత్సవం" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ... ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసీఆర్ ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి తెలంగాణలో పచ్చదనాన్ని 22 శాతం నుంచి 33 శాతానికి పెంచడం లక్ష్యంగా తెలంగాణ హరిత హారాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. సీఎం నేతృత్వంలో మనం గత తొమ్మిదేళ్లలో రికార్డు స్థాయిలో రూ.5,230 కోట్లు ఖర్చుతో 273 కోట్ల మొక్కలు నాటుకున్నామని, అందుకే 2015-16లో రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం 19,854 చదరపు కిలోమీటర్లు ఉండగా, 2023 నాటికి అది 26,969 చదరపు కిలోమీటర్లకు పెరిగిందని ఆయన తెలిపారు,

అలాగే రాష్ట్రంలో 14,864 నర్సరీలు, 19,472 పల్లె ప్రకృతి వనాలు, 109 అర్బన్ ఫారెస్ట్ పార్కులు ఏర్పాటు చేశారని, రాష్ట్రంలో 7.70 శాతం పచ్చదనం పెంచి ప్రకృతికే కానుకగా ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.

చెట్లను నాటి వాటిని పెంచడం మనందరి బాధ్యతగా తీసుకోవాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు ఇంద్రసేన, డీఎంసీ వేణుగోపాల్, ఆశన్న, సాయి బాబా, ఇతర అధికారులు పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంబర్ పేటలో ఘనంగా రాహుల్‌గాంధీ పుట్టినరోజు వేడుకలు

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 19:
బాగ్ అంబర్ పేట డివిజన్ కుర్మ బస్తీలో కాంగ్రెస్ నాయకుడు రావుల సుధాకర్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ వి. హన్మంతన్న హాజరై... రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం భారీ కేక్ కట్ చేశారు. ఈ వేడుకల్లో మాజీ కార్పొరేటర్ పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, శంభుల శ్రీకాంత్ గౌడ్ , సత్తిబాబు, సునీత రెడ్డి , లావణ్య, శ్రీధర్, జమీర్, ఫరీద్, అనిల్, రావుల శేఖర్, శ్రీధర్, భరత్, మహేందర్, మణికాంత్, రాజ్ కిరణ్, శ్రీనివాస్ ,సిద్దు తదితరులు పాల్గొన్నారు.



హరితహారంతో ఆహ్లాదకరమైన వాతావరణం

- కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 19:
తెలంగాణకు మణిహారం హరితహారమని, చెట్లు పెంపకం వల్ల ఆహ్లాదకర వాతావరణం నెలకొని ఉందని గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఇయ్యాల తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన హరితోత్సవంలో భాగంగా గోల్నాక జీహెచ్ఎంసీ విద్యుత్ దహన వాటిక పార్కులో ఆమె పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మానవాళి మనుగడకు చెట్లు ఎంతో అవసరమని భావించిన సీఎం కేసీఆర్ హరితహారం ద్వారా కోట్లాది మొక్కలను నాటించారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, జీహెచ్ఎంసీ అధికారులు ఎస్ తిరుపతి నాయక్, శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'చదువులో ప్రతిభ కనబరిచిన వంజరి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు'

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 19:
అంబర్ పేట డివిజన్ వంజరి సంఘం కార్య వర్గ సమావేశం నిర్వహించారు. ఆ సంఘం అధ్యక్షులు లవంగు ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వచ్చే ఆదివారం ప్రోత్సాహక బహుమతులను అందించాలని నిర్ణయించారు. దీంతో పాటు కార్యవర్గ విస్తరణ , ఆర్థిక నిర్వహణ వంటి వాటిపై చర్చించారు. ఇక నుంచి ప్రతి నెలా రెండవ ఆదివారం జరిగే కార్యవర్గ సమావేశానికి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొనాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డీజీ రాజు, కోశాధికారి వారే బాలకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ వంజరి నాగరాజు, సలహాదారుడు ఎదుగని అశోక్, ఉప అధ్యక్షులు వంజరి భూమన్న, భాస్కర్ ప్రకాశ్, పోత్నక్ ప్రకాశ్, కార్యదర్శులు జొన్నక్ మోహన్ రాజ్, ఏం కే రాజు, వారే రాఘవేంద్ర, అముద మహేష్, కార్యనిర్వహణ కార్యదర్శులు సటికే రాజు, అనంత వెంకటేష్, పొత్నక నాగరాజు, కరిపే శ్రీనివాస్, గోపాల్ శ్రీనివాస్ సభ్యులు బెండె మధు, కరిపె రాజు, కనుకాంటి సాయిలు, నాగం శివ, డొరే నాగరాజు, జొన్నక్ మహేశ్ మరియు వారే నాగరాజు, కనుకంటీ శివా అముద మురళీ, కాలేరు అనీల్ కుమార్, హనుమాండ్లు, పటేల్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

నీటి పారుదల శాఖపై ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్ష

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 19:
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో నీటి పారుదల శాఖపై ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు, ఇరిగేషన్ శాఖ అధికారులు హాజరయ్యారు. రుతుపవనాలు ఆలస్యం అవుతున్న నేపథ్యంలో.. రాష్ట్ర రైతాంగానికి వానాకాలం పంట సాగునీటి సరఫరాపై కేసీఆర్ చర్చిస్తున్నారు. ఇక జలాశయాల్లో నీటి నిల్వతో పాటు సంబంధిత విషయాలపై మంత్రులు, అధికారులతో కేసీఆర్ చర్చించారు.

మళ్లీ గెలిచేది మనమే... అందులో డౌట్ లేదు

తుమ్మలూరులో హరితోత్సవంలో సీఎం కేసీఆర్

ఇయ్యాల్టి న్యూస్, మహేశ్వరం, జూన్ 19: వచ్చే ఎన్నికల్లో మళ్లీ తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు సీఎం కేసీఆర్. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం తుమ్మలూరులో హరితోత్సవంలో పాల్గొన్నారు కేసీఆర్. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. అన్ని రంగాల్లో తెలంగాణ నంబర్ వన్ గా ఉందన్న కేసీఆర్.. మళ్లీ అధికారంలోకి వస్తామని.. అందులో ఎలాంటి డౌట్ లేదని చెప్పారు.

మహేశ్వరంలో మెడికల్ కాలేజీ మంజూరు చేస్తున్నామని తెలిపారు కేసీఆర్. అలాగే శంషాబాద్ నుంచి మహేశ్వరం వరకు మెట్రోను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని వెల్లడించారు. బీహెచ్ఈఎల్ నుంచి మహేశ్వరం, కందుకూరు వరకు మెట్రోపై చర్చలు జరుగుతున్నాయన్నారు.

అలాగే తుమ్మలూరులో విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేస్తున్నామన్నారు. తుమ్మలూరులో కమ్యూనిటీ హాల్ కు కోటి రూపాయలు మంజూరు చేస్తున్నామన్న కేసీఆర్.. దశాబ్ది కమ్యూనిటీ హాల్ అని పేరు పెట్టాలని సూచించారు. మొదట్లో హరితహారం అంటే కాంగ్రెస్ నేతలు జోకులేశారని.. తెలంగాణలోని గ్రామాల్నీ పచ్చగా ఉన్నాయన్నారు కేసీఆర్. తెలంగాణలో 7.7 శాతం పచ్చదనం పెరిగిందన్నారు. ఏడేళ్లలో హరితహారం

ఖర్చు రూ.10 వేల కోట్లని వెల్లడించారు. 85 శాతం ప్రాజెక్టులు పూర్తయ్యాయని.. గోదావరి నీళ్లను చేవేళ్ల ప్రాంతానికి తెచ్చే బాధ్యత తనదేనని చెప్పారు. గోదావరి నీటిని హిమాయత్ సాగర్, గండిపేటకు లింక్ చేస్తామని తెలిపారు.

చేవేళ్ల ప్రాంతానికి కొన్ని రోజుల్లోనే నీళ్లు తెస్తామని హామీ ఇచ్చారు కేసీఆర్. దేశంలో వడ్లు పండిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ నంబర్ వన్ ప్లేసులో ఉందన్నారు. గతంలో తనకు దాసరపల్లిలో పొలం ఉండేదని..నీళ్ల కోసం 10-15 బోర్లు వేశానని చెప్పారు. కానీ ఇపుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. ఎక్కడ చూసినా నీళ్లకు కొదవలేదన్నారు.

ఒక్క రోజే 35 లక్షల కుటుంబాలను కలవనున్న బీజేపీ నేతలు..

తెలంగాణలో జూన్ 22న 'ఇంటింటికీ బీజేపీ'..

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 19:
కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు పూర్తయ్యాయి. తొమ్మిదేళ్ల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా 'ఇంటింటికీ బీజేపీ' కార్యక్రమాన్ని చేపట్టింది బీజేపీ. ఇందులో భాగంగా తెలంగాణ బీజేపీ నేతలు జూన్ 22న రాష్ట్రంలో ఒకే రోజు 35 లక్షల కుటుంబాలను కలవని ప్లాన్ చేశారు. పోలింగ్ బూత్ అధ్యక్షుడి నుంచి రాష్ట్ర అధ్యక్షుడి వరకు నేతలంతా ఓటర్ల ఇళ్లకు వెళ్లనున్నారు. ఒక్కో బూత్ ప్రెసిడెంట్ కనీసం 100 కుటుంబాలను కలుస్తారు ఆ పార్టీ నాయకులు తెలిపారు. రాష్ట్ర స్థాయి నాయకులు ఆయా నియోజకవర్గాల్లోని కుటుంబాలను కలిసి మోదీ పాలన, ఏం చేశారు.. ఏం చేయనున్నారు అనే అంశాలపై వెల్లడించనున్నారుఈనెల 22 ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నేతలు కుటుంబాలను కలుస్తారు. తెలంగాణ వ్యాప్తంగా 35 లక్షల బూత్ కమిటీలు ఉన్నాయని.. వాటి కేంద్రంగా 'ఇంటింటికీ బీజేపీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యూహం రచించించారు బీజేపీ నాయకులు. ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించనున్నారు.రీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని చైతన్యపురిలోని కుటుంబాలను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కలవనున్నారు. అదేవిధంగా కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డితోపాటు ఇతర సీనియర్ నేతలు కూడా తమ నియోజకవర్గంలోని ప్రజలను కలిసి ప్రధాని మోదీ ఈ తొమ్మిదేళ్లలో ఏం చేశారో చెప్పనున్నారు. మహాజనసంపర్క్ యాత్రలో భాగంగా బీజేపీ నేతలు జూన్ 22 నుంచి 30 వరకు ప్రజలను కలుస్తున్నారు.

తొమ్మిదేళ్లలో ప్రధాని మోదీ..

నెహ్రూ, ఇందిర తర్వాత.. తొలి దఫా కన్నా రెండోదఫాలో ఎక్కువ సీట్లు సాధించిన నేతగా నరేంద్రమోదీ రికార్డు సృష్టించారు. రాజీవ్‌గాంధీ తర్వాత సింగిల్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నాయకుడాయన. దేశాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకువెళ్లాలంటే.. ఒక విజన్ ఉండాలి. ముందు అన్ని వర్గాలను ఒక్కతాటిపైకి తీసుకురావాలి. వాస్తవానికి అత్యంత సంక్లిష్టమైన ఈ దేశాన్ని ఒక్కతాటిపై ముందుకు తీసుకెళ్లడం మామూలు విషయం కాదు. గొప్ప సంకల్పబలం ఉన్న నాయకులకైనా అంతకుమించిన సమస్యలు ఎదురవుతాయి. ప్రస్తుతం నరేంద్రమోదీ అదే దశలో ఉన్నారు.

అసలే ప్రపంచ ఆర్థికమాంద్యం, ఇంతలో కరోనా వైరస్ కలగలసి- దేశాన్ని సుడిగుండంలోకి నెడుతున్న పరిస్థితి. ఈ నైరాశ్యాన్ని తరిమికొట్టడానికి నరేంద్రమోదీ- హెర్క్యులస్‌లా ముందు నిలబడ్డారు. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లోనూ- భారత్‌ను గ్లోబల్ లీడర్‌గా చేయాలన్న ఆశలను, ఆశయాలను వదిలపెట్టని విక్రమార్కుడిలా ముందుకు వెళు న్నారు మోదీ.

రేపు బల్కంపేట ఎల్లమ్మ తల్లి లగ్గం...
ఏర్పాట్లు పూర్తి : మంత్రి తలసాని

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 19:
నగరంలోని బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కల్యాణం రేపు మంగళవారం(20)న అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని, అందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారుజ. ఇయ్యాల సోమవారం అమ్మవారి కల్యాణం ఏర్పాట్లను ఆయన పరిశీలించి అధికారులకు, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎల్లమ్మ అమ్మవారి కల్యాణం రోజున అమ్మవారిని దర్శించుకుంటే శుభం జరుగుతుందని భక్తుల విశ్వాసమని తెలిపారు. ఆలయానికి వివిధ ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి లక్షలాదిగా వచ్చే భక్తులుఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ఏర్పాట్లు చేశామని అన్నారు. ఆలయ నిర్వాహకులు, భక్తులు ,అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బల్కంపేట ఆలయం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఆలయానికి రూ.4కోట్ల ఆదాయం రాగా నేడు రూ. 22 కోట్ల ఆదాయం వస్తుందన్నారు.

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని దేవాలయాలను అభివృద్ధి చేస్తుందని పేర్కొన్నారు. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని , వేములవాడ, బాసర, భద్రాద్రి ఆలయాలు కూడా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు.

తపస్ యూఏవీ పరీక్ష
సూపర్ సక్సెస్...

ఇయ్యాల్టి న్యూస్, బెంగళూరు, జూన్ 19:
భారత నౌకాదళం సహకారంతో డీఆర్‌డీవో అరుదైన మైలురాయిని చేరుకుంది. తపస్ యూఏవీ (మానవ రహిత వైమానిక వాహ నం) కమాండ్, కంట్రోల్ సామర్థ్యాన్ని విజయవంతంగా పరీక్షించింది. కర్ణాటకలోని చిత్రదుర్గ ఏటీఆర్ నుంచి గత శు క్రవారం ఉదయం 7:35 గంటలకు బయల్దేరిన తపస్ 285 కి.మీ. ప్రయాణించి బెంగళూరులోని కార్వార్ నౌకాదళ స్థావరానికి చేరుకుంది.

అక్కడి నుంచి 148 కి.మీ. దూరంలో సముద్రంలో ఉన్న యుద్ధనౌక ఐఎన్ఎస్ సుభద్ర వరకు ప్రయాణించింది. ఈ క్రమంలో యూఏవీ కమాండ్, కంట్రోల్ సామర్థ్యాన్ని పరీక్షించినట్టు డీఆర్‌డీవో వెల్లడించింది. ఇది సముద్ర మట్టానికి 20వేల అడుగుల ఎత్తులో 3:30 గంటల ప్రయాణాన్ని పూర్తిచేసిందని, ఐఎన్ఎస్ సుభద్ర 40 నిమిషాలపాటు దీని కార్యకలాపాలను నియంత్రించిందని డీఆర్‌డీవో ఇయ్యాల తెలిపింది.

తిరుమల భక్తులకు మరిన్ని సేవలు..
టీటీడీ బోర్డు కీలక నిర్ణయాలు

ఇయ్యాల్టి న్యూస్, తిరుమల, జూన్ 19:
తిరుమలకు వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు తిరుమల, తిరుపతి దేవస్థానం పాలకమండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది . ఈ మేరకు సోమవారం జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి వెల్లడించారు. భక్తుల సేవకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు. తిరుమలకు వచ్చే భక్తులు లడ్డు కౌంటర్ల లో ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి రూ.14 కోట్లతో అదనపు లడ్డూ కౌంటర్లను నిర్మిస్తామని ఆయన తెలిపారు. రూ. 97 కోట్లతో స్విమ్స్ ఆధునికరణకు నిధులను కేటాయిస్తున్నట్లు ఆయన వివరించారు. రూ.6.65 కోట్లతో తిరుచానూరు పుష్కరిణి అభివృద్ధి, రూ.7 కోట్లతో టీటీడీలోని అన్ని విభాగాలలో నూతన కంప్యూటర్ ఏర్పాటుచేయడానికి సమావేశం తీర్మానించిందన్నారు. రూ.20.50 కోట్లతో సేవాసదన్, వకుళమాతతో పాటు పలు గదుల నిర్వహణను ప్రైవేట్ సంస్థకు కేటాయించాలని, రూ.2.35 కోట్లతో హెచ్‌వీసీ ప్రాంతంలో ఉన్న 144 గదులు ఆధునీకరణ చేపట్టనున్నట్లు తెలిపారు.

రైతన్నలకు గుడ్ న్యూస్...
ఈ నెల 26 నుంచి రైతుబంధు నిధులు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 19:
తెలంగాణ ప్రభుత్వం రైతులకు శుభవార్త వినిపించింది. ఈ నెల 26 నుంచి రైతు బంధు నిధులు విడుదల చేయాలని సర్కార్ నిర్ణయించింది. వానాకాలం పంట పెట్టుబడి కింద రైతుల ఖాతాల్లో నిధులు జమ కానున్నాయి.

త్వరలో పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. పట్టాల పంపిణీ అనంతరం పోడు రైతులకు కూడా రైతుబంధు సాయం అందించాలని అధికారులను ఆదేశించారు కేసీఆర్.

ప్రభుత్వ ప్రకటనతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 19:
దేశీయ బెంచ్ మార్క్ సూచీలు వారంలో తొలిరోజైన సోమవారం నష్టాల్లో ముగిశాయి. ఉదయం స్వల్ప లాభాలతో మొదలైన స్టాక్ మార్కెట్లు జీవితకాల గరిష్టం దిశగా పయనించినా.. రికార్డ్ మార్క్‌ను అందుకోలేకపోయాయి. మదుపురులు లాభాల స్వీరణకు దిగడంతో ట్రేడింగ్ మొదలైన గంటలోనే సూచీలు పతనం వైపు పరుగులుపెట్టాయి. దానికి తోడు అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న ప్రతికూల సంకేతాలు సైతం నష్టాలకు కారణమయ్యాయి. ఇవాళ ఉదయం సెన్సెక్స్ 63,471.21 పాయింట్ల వద్ద ట్రేడింగ్ మొదలై ఒక దేశలో 63,574.69 పాయింట్లకు చేరి.. ట్రేడింగ్ ముగిసే సరికి 216.88 పాయింట్లు పతనమై 63,168.30 వద్ద స్థిరపడింది.

నిఫ్టీ 18,873.30 పాయింట్ల వద్ద ట్రేడింగ్ మొదలై.. చివరకు 70.55 పాయింట్లు తగ్గి 18,755.45 వద్ద ముగిసింది.

ట్రేడింగ్‌లో దాదాపు 1,623 షేర్లు పురోగమించగా.. 1,937 షేర్లు క్షీణించాయి. అలాగే 163 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో

అదానీ ఎంటర్‌ప్రైజెస్, కోటక్ మహీంద్రా బ్యాంక్, హీరో మోటోకార్ప్, యాక్సిస్ బ్యాంక్, అదానీ పోర్ట్స్ అత్యధికంగా నష్టపోయాయి. హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, టెక్ మహీంద్రా, టీసీఎస్ లాభపడ్డాయి.

సెక్టార్లలో ఆటో, బ్యాంక్, రియల్టీ, పవర్, రియల్టీ, ఎఫ్ఎంసీజీ ఒక్కొక్కటి 0.5 శాతం తగ్గగా.. పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ ఒక శాతం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇండెక్స్ 0.4 శాతం పెరిగింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ముగిశాయి.

దశాబ్దాల పాటు ధ్వంసమైన పర్యావరణానికి వరం..
తెలంగాణ హరితహారం : మంత్రి కేటీఆర్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 19:
తెలంగాణ తల్లి ఆకుపచ్చ చీర కట్టుకున్నట్టు.. భూమి తల్లికి పచ్చని రంగేసినట్టు.. ఇప్పుడు ఎక్కడ చూసినా పచ్చని చెట్లతో తెలంగాణ ప్రాంతం అలరారుతున్నది. దశాబ్దాలపాటు నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రాంతం.. నేడు పచ్చని పంటలతో, మైదాన ప్రాంతం నిండుగా దట్టమైన చెట్లతో మూడమూచ్చటగా ఉన్నది. ఇదంతా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తెలంగాణకు హరితహారం కార్యక్రమం వల్లే సాధ్యమైంది. తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఇవాళ హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. దశాబ్దాల పాటు ధ్వంసమైన పర్యావరణానికి వరం.. మహోద్యమంలో సాగుతున్న తెలంగాణ హరితహారం అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ పునర్నిర్మాణం అంటే.. ప్రజల బతుకుచిత్రాన్ని మార్చడమే కాదు.. ధ్వంసమైన అడవులను పునరుద్ధరించడం.. సకల జీవరాశులను సంరక్షించడం అని యావత్ దేశానికి సగర్వంగా చాటిచెప్పిన దార్శనిక ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అని పేర్కొన్నారు. గ్రేట్ వాల్ ఆఫ్ చైనాను తలదన్నేలా.. ఈ గ్రీన్ వాల్ ఆఫ్ తెలంగాణ నిర్మాణంలో.. భాగస్వాములైన ప్రకృతి ప్రేమికులందరికీ హృదయపూర్వక దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు అని పేర్కొంటూ కేటీఆర్ తన ట్వీట్ చేశారు.

యూతే టార్గెట్‌గా.... ప్రాణాలు తీసే ఇంజక్షన్లు పట్టివేత

ఇయ్యాల్టి న్యూస్, క్రైమ్, జూన్ 19: హైదరాబాద్‌లో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. నగర శివార్లలోని మైలార్‌దేవ్‌పల్లిలో పెద్ద మొత్తంలో మెఫెంటెర్మైన్ సల్ఫేట్ ఇంజెక్షన్లను డ్రగ్స్ కంట్రోల్ అధికారులు పట్టుకున్నారు. 400 వరకు ఇంజక్షన్లను అధికారులు సీజ్ చేశారు. మైలార్‌దేవ్‌పల్లి పరిధిలోని వట్టేపల్లి, దుర్గానగర్ చౌరస్తా వద్ద డ్రగ్స్ విక్రయిస్తుండగా రెడ్ హాండెడ్‌గా పట్టుకున్నారు. జిమ్ ట్రైనర్ నితీశ్, రాహుల్‌తోపాటు సోహెల్‌లను అరెస్ట్ చేశారు. పట్టుబడ్డ ఇంజక్షన్లను ఎక్కడి నుంచి తెస్తున్నారు, దీనివెనుక ఎవరున్నారనే కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. ఈ ఇంజక్షన్లను ఎక్కువగా జిమ్‌లో బాడీబిల్డర్‌ల కోసం వాడి దుర్వినియోగం చేస్తున్నారని అధికారుల విచారణలో తేలింది.

స్మార్ట్ టీవీల్లో ట్విటర్ వీడియో యాప్..

ఎలాన్ మస్క్ ప్రకటన

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్ , జూన్ 19: స్మార్ట్ టీవీల కోసం ట్విటర్ వీడియో యాప్ అందుబాటులోకి రాబోతున్నది. ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకురాబోతున్నామని, ట్విటర్ ప్రణాళికల్లో వీడియో యాప్ ప్రస్తావన కూడా ఉన్నదని దాని యజమాని ఎలాన్ మస్క్ ప్రకటించారు. ట్విటర్ ప్లాట్‌ఫామ్‌లో పెరుగుతున్న వీడియో కంటెంట్‌పై దృష్టి పెట్టడానికి కంపెనీ కొత్త ప్రణాళికలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నదని పేర్కొన్నారు. స్మార్ట్ టీవీల కోసం ట్విటర్ వీడియో యాప్ అవసరమంటూ S-M Robinson అనే ఓ ట్విటర్ యూజర్ చేసిన ట్వీట్‌కు ఎలాన్ మస్క్ స్పందిస్తూ.. త్వరలో ట్విటర్ వీడియో యాప్‌ను అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు వెల్లడించారు. మీరు కోరుకుంటున్న యాప్ అతి త్వరలోనే రాబోతోంది అంటూ రాబిన్సన్‌కు ఎలాన్ మస్క్ రిప్లై ఇచ్చాడు. అందుకు ప్రతిగా

రాబిన్సన్ మరో ట్వీట్ చేశాడు. ట్విటర్ వీడియో యాప్ అందుబాటులోకి వచ్చిన రోజు తాను యూట్యూబ్ సబ్‌స్క్రిప్షన్‌ను క్యాన్సిల్ చేస్తానని, ఇక ఎప్పుడూ యూట్యూబ్ వైపు చూడనని ఆ ట్వీట్‌లో పేర్కొన్నాడు.

గోవాలో ప్రారంభమైన జీ-20 టూరిజం వర్కింగ్ గ్రూప్ సమావేశాలు

ఇయ్యాల్టి న్యూస్, గోవా, జూన్ 19: గోవాలో ఇయ్యాల్టి నుంచి జీ-20 టూరిజం వర్కింగ్ గ్రూప్ సమావేశాలు జరగుతున్నాయి. . ఇయ్యాల, రేపు 2 రోజుల పాటు ఈ సమావేశాలు నిర్వహిస్తున్నారు. అలాగే జూన్ 21, 22 తేదీల్లో జీ-20 టూరిజం మనిస్టర్స్ కాన్ఫరెన్స్ జరగనుంది. ప్రపంచంలో అనేక ప్రాంతాల్లో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతోంది. అయినప్పటికి ఈ రంగంలో కూడా చాలా సమస్యలు ఉన్నాయి. దీంతో ప్రస్తుత పర్యాటక రంగంలో ఎదుర్కొంటున్న సవాళ్లు, వాటి పరిష్కారాలు అనే అంశాలపై ఈ సమావేశాల్లో ప్రధానంగా చర్చ జరగనుంది. ఇప్పటివరకు జరిగిన జీ-20 టూరిజం వర్కింగ్ గ్రూప్ సమావేశాల ఫలితాలపై చర్చించి.. పరస్పర సహకారంపై వర్కింక్ గ్రూప్ ఉమ్మడి ప్రకటనను ఆమోదించనుంది. గ్రీన్ టూరిజం, డిజిటలైజేషన్, నైపుణ్యాలు, పర్యాటక రంగంలో ఎంఎస్ఎంఈలు, టూరిజం డెస్టినేషన్ అనే

ఐదు అంశాలపై ప్రధాన చర్చ జరిగింది. 2030 నాటికి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో పర్యాటక రంగం ప్రాధాన్యతల గురించి కూడా చర్చిస్తున్నారు. ప్రారంభ సమావేశంలో గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, కేంద్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి, కేంద్ర పర్యాటక మరియు షిప్పింగ్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ యశో నాయక్ మరియు కేంద్ర పర్యాటక మరియు రక్షణ శాఖ సహాయ మంత్రి అజయ్ భట్‌లు ప్రసంగించారు. ఈ సమావేశాల్లో భాగంగా ల్యాంప్ డాన్స్, కథక్, గోవా మాండో మ్యూజిక్ అండ్ డాన్స్, దేఖ్నీ డాన్స్, ముసల్ ఖేల్, గోమంత్ రంగ్ వంటి గోవా సాంస్కృతిక వారసత్వం చాటే సాంస్కృతిక కార్యక్రమాలు సైతం నిర్వహించారు.

మరో ప్రయోగానికి ఇస్రో రెడీ..

చంద్రయాన్-3 మిషన్‌కు శ్రీహరికోటలో ఏర్పాట్లు.

ఇయ్యాల్టి న్యూస్, శ్రీహరికోట, జూన్ 19: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో ప్రతిష్టాత్మక ప్రయోగానికి సిద్ధమవుతోంది. మరికొన్ని రోజుల వ్యవధిలోనే కీలక ఘట్టం అవిష్కృతం కానుంది.. అది కూడా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ప్రయోగం చేపట్టనుంది. రికార్డు స్థాయి ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రవేశ పెడుతూ ప్రపంచ దేశాలను సైతం ఆకట్టుకుంటున్న ఇస్రో.. చంద్రుడి పై మరిన్ని పరిశోధనలు చేపట్టేందుకు సిద్ధమైంది. అత్యాధునిక టెక్నాలజీతో జులై రెండవ వారంలో %ూఎవీ%-3 రాకెట్ ద్వారా చంద్రయాన్ 3 ప్రయోగానికి ఏర్పాట్లు పూర్తి కావస్తున్నాయి. ఇప్పటికే ఇస్రో హెడ్ క్వార్టర్ అయిన బెంగుళూరులో శాటిలైట్ అనుసంధాన పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. అన్ని పనులు అనుకున్న సమయానికి పూర్తయితే చంద్రయాన్ 3 మిషన్ ప్రయోగాన్ని ఇస్రో శాస్త్రవేత్తలు తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుండి జూలై 12న ప్రయోగించేందుకు ప్రయోగ సన్నాహాలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు.. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో చంద్రుని పై పరిశోధనలు చేసేందుకు మొట్టమొదటిసారిగా 2008వ సంవత్సరంలో అక్టోబర్ 24 వ తారీఖున 380 కోట్ల రూపాయల ఖర్చుతో ఇస్రో మొట్టమొదటిసారిగా చంద్రుడిపై ప్రయోగాలు చేపట్టి చంద్రునిపై నీటి జాడలు ఉన్నాయని కనుగొని భారతమాత జెండాను నాటిన సత్తా ఇస్రో చాటుకుంది. అయితే చంద్రుని కక్షపై మరింతగా అన్వేషణలు చేపట్టాలని దాల్చిన ఇస్రో 2019 జూలై 22న జిఎస్ఎల్వీ మార్క్.3 రాకెట్ ప్రయోగం ద్వారా చంద్రుని పైకి రెండవసారి ప్రయోగం చేపట్టి ఆర్బిటర్ సహాయం ద్వారా చంద్రుని కక్షలోకి ప్రవేశపెట్టి అచ్చట నుండి ల్యాండర్ను చంద్రగ్రహణం పైకి దింపి ల్యాండర్ నుండి రోవర్ను చంద్రునిపై దింపి 14 రోజులు పాటు అన్వేషణలు చేపట్టి చంద్రుని ఉపరితలంపై ఏమి ఏమి నిక్షేపాలు, ఖనిజాలు, లేదా ఏమైనా మౌలిక వనరులు ఉన్నాయో అవి మానవాళికి ఏవిధంగా ఉపయోగపడతాయో ప్రయోగాలు చేయడానికి ఇస్రో చంద్రయాన్..2 ప్రయోగం ను చేపట్టింది. అయితే చంద్రయాన్ 2 ప్రయోగం ద్వారా లునార్ ఆర్బిటర్ సహాయంతో చంద్రుని కక్షలో చేరాక ఇస్రో శాస్త్రవేత్తలు ప్లాన్ ప్రకారమే ఆర్బిటర్ చంద్రుని పై నుండి ల్యాండర్ విడిపోయాయి.. ఆ తర్వాత ల్యాండర్ చంద్రుడు

పై కక్ష నుండి చంద్రుడు ఉపరితలం పైకి ప్రయాణం సాగించింది. ల్యాండ్ చంద్రుడు ఉపరితలం పై నుండి రెండు కిలోమీటర్లు ఎత్తున ఉండగానే భూమితో సంబంధాలు తేగిపోయాయి. దీంతో ఇస్రో శాస్త్రవేత్తలకు నిరాశను మిగిల్చింది, అయితే చంద్రయాన్ 2 ప్రయోగం 90% విజయం సాధించినట్లు ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు.

దేశంలో భారీ వర్ష సూచన..

పశ్చిమబెంగాల్‌లో హైఅలర్ట్ : ఐఎండీ

ఇయ్యాల్టి న్యూస్, వెదర్, జూన్ 19: దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉత్తరాఖండ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో రాగల నాలుగు రోజులపాటు భారీగా వర్షాలు కురుస్తాయని ఐఎండీ తన నివేదికలో పేర్కొన్నది. అదేవిధంగా పశ్చిమబెంగాల్, సిక్కిం, అస్సాం, మేఘాలయ రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో రాబోయే నాలుగు రోజులపాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని ఐఎండీ వెల్లడించింది. అంతేగా వచ్చే మూడు రోజుల్లో ఉత్తరప్రదేశ్‌లోని వేర్వేరు చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. అటు దక్షిణాదిలో కూడా తమిళనాడుకు అతిభారీ వర్ష సూచన ఉందని ఐఎండీ ప్రకటించింది.

బాసర ట్రిపుల్ ఐటీలో ప్రవేశాల గడువు పొడిగింపు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 19: బాసర ఆర్జీయూకేటీలో ప్రవేశాల దరఖాస్తుల గడువు పొడిగించారు. అర్హులైన విద్యార్థులు ఈ నెల 22వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దివ్యాంగులు, స్పోర్ట్స్, క్యాప్ కోటా విద్యార్థులకు ఈ నెల 27వ తేదీ వరకు అవకాశం కల్పించారు. ఆర్జీయూకేటీకి ఎంపికైన అభ్యర్థుల జాబితాను జులై 3వ తేదీన

విడుదల చేయనున్నట్లు బాసర ట్రిపుల్ ఐటీ అధికారులు వెల్లడించారు. ఓసీ, ఓబీసీ విద్యార్థులకు దరఖాస్తు ఫీజుగా రూ.500 చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.450 చెల్లించాలి. పదోతరగతిలో వచ్చే మార్కుల (జీపీఏ) ఆధారంగానే సీట్లు కేటాయించనున్నట్లు ఆర్జీయూకేటీ వీసీ తెలిపారు. 18 సంవత్సరాలు మించిన విద్యార్థులకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లేదు.

ఈజిప్ట్ మసీదును సందర్శించనున్న ప్రధాని మోదీ..?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 19: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 24, 25 తేదీల్లో ఈజిప్ట్‌లో పర్యటించనున్నారు. 2023 జనవరిలో ఢిల్లీలో భారత గణతంత్ర దినోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంలో ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా ఎల్సీసీ.. మోడీని కలిసి తమ దేశానికి రావాలని ఆహ్వానించారు. ఈ ఆహ్వానం మేరకు ఈజిప్టుకు వెళుతున్న మోదీ.. ఓల్డ్ కైరోలోని చారిత్రక అల్ హకీమ్ మసీదును సందర్శించనున్నారు. ఈ మసీదుకు దాదాపు 1,000 సంవత్సరాల చరిత్ర ఉంది. దావూదీ బోహ్రా కమ్యూనిటీ సహాయంతో గత ఆరేళ్ళ వ్యవధిలో(2017-2023) అల్ హకీమ్ మసీదు పునరుద్ధరణ పనులు పూర్తి చేశారు. ఆరో ఫాతిమిద్ ఖలీఫ్ పేరును ఈ మసీదుకు పెట్టారు. కైరో సిటీ నడిబొడ్డున ఇది ఉంది. భారత్ లో ఉన్న దావూదీ బోహ్రా కమ్యూనిటీ ఈ మసీదు పునరుద్ధరణకు

సహకరించింది. అల్-హకీమ్ మసీదు సందర్శన సందర్భంగా ప్రధాని మోదీ వెంట, ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫతా కూడా ఉంటారని భావిస్తున్నారు. 2015లో అబుదాబిలోని షేక్ జాయెద్ గ్రాండ్ మసీదు, 2018లో ఇండోనేషియాలోని గ్రాండ్ ఇస్తిఖ్‌లాల్ మసీదులను కూడా మోదీ సందర్శించారు.

కిమ్ రాజ్యంలో ఆకలి చావులు.. పక్క రాష్ట్రం నుంచి ఫుడ్ ఐటమ్స్....

తెచ్చుకుంటే కాల్పులు!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 19: కరోనా నుంచి యావత్ ప్రపంచం బయటపడిన ఉత్తర కొరియా మాత్రం ఇంకా ఆంక్షల వలయంలోనే చిక్కుకుపోయింది. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ సరిహద్దులను ఇంకా తెరవకపోవడంతో.. ఆ దేశం తీవ్రమైన ఆహార సంక్షోభం ఎదుర్కొంటోంది. అక్కడి ప్రజలు సరైన తిండిలేక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ప్యాంగ్యాంగ్‌లో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఇటీవల ఆకలిచావుల బారిన పడినట్లు స్థానిక మహిళ ఒకరు వెల్లడించినట్లు ఓ అంతర్జాతీయ మీడియా సంస్థ తెలిపింది. మరో గ్రామంలోనూ ఆకలితో ఇప్పటివరకు ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు ఓ గృహ నిర్మాణ కార్మికుడు వాపోయాడు. ఒకప్పుడు కొవిడ్‌తో ప్రాణాలు పోతాయేమోనని

భయపడ్డామని.. కానీ, ఇప్పుడు ఆకలి చావులకు వణికిపోతున్నామని అక్కడి వారు ఆవేదన వ్యక్తం చేస్తుండటం.. వారి దయనీయ స్థితికి అద్దం పడుతోంది.
కొందరు ప్రజలు పొరుగుదేశం నుంచి అక్రమంగా ఆహార పదార్థాలను తరలించేందుకు యత్నించడంతో.. అటువంటి చర్యలకు దిగకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు అధికారులు. సరిహద్దులు దాటితే.. కాల్చివేయాలని గార్డులకు కూడా ఆదేశాలిచ్చారట.

ఫాల్తూ గాడు.. ఇద్దరిని చంపిండు..

మొసళ్లకు మేత వేసిండు..?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 19: ప్రేమ వ్యవహారం ఒక జంట ప్రాణాలు తీసింది. ఈ ఘోరం మధ్యప్రదేశ్ లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మొరెనా జిల్లాలోని రతన్ బసాయి గ్రామానికి చెందిన శివాని తోమర్(18), బలుపురా కు చెందిన రాధేశ్యామ్?(21) లు ప్రేమించుకున్నారు. వారి ప్రేమను శివాని కుటుంబ సభ్యులు అంగీకరించలేదు. ఈ క్రమంలో ఇరువురిని చంపాలని నిర్ణయించుకున్నారు.ఈ క్రమంలో రాధేశ్యామ్? కనిపించట్లేదని ఆయన తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మొదట వారిద్దరూ పారిపోయి ఉంటారని భావించిన పోలీసులు,



వారు వెళ్లిపోవడాన్ని గ్రామంలోని వారెవరూ చూడలేదనడంతో కేసును సీరియస్‌గా తీసుకున్నారు.
అనంతరం యువతి తండ్రి, బంధువులను విచారించగా వారిద్దరిని తామే హత్య చేసినట్లు అంగీకరించారు. జూన్3 న ఈ ఘటన జరిగినట్లు పోలీసులు తెలిపారు. బరువైన రాళ్లను వారికి కట్టి చంబల్? నదిలో పడేసినట్లు వారు వెల్లడించారు.
మృతదేహాలు వెలికి తీసేందుకు రెస్క్యూ టీం సాయం తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. చంబల్ ఘరియాల్ అభయారణ్యంలో 2000 కంటే ఎక్కువ ఎలిగేటర్‌లు, 500లకు పైగా మంచి నీటి మొసళ్లు ఉన్నాయి.

గ్రీస్ పడవ ప్రమాదం.. 12 మంది మానవ అక్రమరవాణాదారుల అరెస్ట్

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 19: యూరోప్ లోని గ్రీస్ సమీపంలో ఇటీవల ఘోర పడవ ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. సుమారు 750 మంది అక్రమవలసదారులతో వెళ్తున్న బోటు మధ్యధరా సముద్రంలో గత బుధవారం బోల్తాపడింది. ఈ దుర్ఘటనలో ఇప్పటి వరకు 79 మృతదేహాలను వెలికితీశారు. కాగా, పడవ ప్రమాద ఘటనలో 300 మంది పాకిస్థానీ పౌరులు మరణించినట్లు ఆ దేశం ప్రకటించింది.

ప్రమాదంలో అధికశాతం మంది బాధితులు తమ జాతీయులే కావడంతో పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ స్పందించారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపారు. సోమవారం జాతీయ సంతాపదినంగా ప్రకటించారు. మరోవైపు ఈ ఘటనలో 12 మంది మానవ అక్రమ రవాణాదారులను పాకిస్థాన్ తాజాగా అరెస్ట్ చేసింది. ఈనెల 14వ తేదీన వలసదారులతో వెళ్తున్న చేపల పడవ (చిన్ననాటి నౌకలాంటిది) మధ్యధరా సముద్రంలో బోల్తాపడిన విషయం తెలిసిందే. పడవ లిబియాలోని టొబ్రుక్ నుంచి ఇటలీకి బయల్దేరిన సమయంలో గ్రీస్ లోని ప్యాలోస్ తీరానికి 80 కిలోమీటర్ల దూరంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది.

జైలు ఖైదీలకు బ్యాడ్ న్యూస్... చికెన్, మటన్ బంద్.!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 19: ఖైదీలకు ఇది నిజంగానే బ్యాడ్ న్యూస్...చంచల్‌గూడ, చర్లపల్లి జైళ్లలో ఖైదీలకు మాంసాహారం బంద్ అయ్యింది. పురుషుల కారాగారంతో పాటు మహిళా కారాగారంలోనూ ఖైదీలకు రెండు వారాలుగా చికెన్, మటన్ ఇవ్వట్లేదని వార్తలు వస్తున్నాయి. జైళ్ల శాఖలో నిధులకు కటకట ఏర్పడటంతో ఖైదీలకు మాంసాహారం సరఫరా నిలిచిపోయినట్లు సమాచారం. మాంసాహారం సరఫరా చేసే కాంట్రాక్టర్‌కు సుమారు 2 కోట్ల రూపాయల వరకూ జైళ్ల శాఖ బకాయి ఉన్నట్టు తెలుస్తోంది.. బడ్జెట్ విడుదల కాకపోవడంతోనే ఈ పరిస్థితి తలెత్తినట్టు తెలిసింది. ఖైదీలకు మొదటి ఆదివారం మటన్.. మిగిలిన ఆదివారాలు చికెన్ వడ్డిస్తారు. ఇదిలా ఉంటే, రాష్ట్రవ్యాప్తంగా జైళ్లలో పాలు, రేషన్, గ్యాస్ సరఫరాలో కూడా సమస్యలు ఉన్నట్టు తెలుస్తోంది.
12 నెట్ నుంచి వాడుకొ

ప్రకృతి ఒడిలో పరువాల విందు..

ప్రియా ప్రకాష్ వారియర్ ఫోటోస్ వైరల్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 19: హీరోయిన్స్ సినిమాలతో పాటు సోషల్ మీడియాతోనూ అభిమానులను ఆకట్టుకుంటూ ఉంటారు. తమ సినిమాల అప్డేట్స్ తోపాటు వ్యక్తిగత విషయాలను కూడా అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. ఇక కొంతమంది ముద్దుగుమ్మలు సోషల్ మీడియా ద్వారా కూడా అవకాశాల కోసం గాలులు వేస్తూ ఉంటారు. రకరాల ఫోటో షూట్స్‌తో అభిమానులను ఆకట్టుకుంటుంటారు. అలాగే నెట్టింట రెచ్చిపోయే భామల్లో ప్రియా ప్రకాష్ వారియర్ ఒకరు. ఈ చిన్నదని గురించి తెలియని సినీ లవర్స్ ఉండరు. ఒకే ఒక్క సినిమాతో ఓవర్ నైట్ లో ఫాలోయింగ్ పెంచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. ఓరు ఆధార్ లవ్ అనే మలయాళ సినిమాతో పరిచయం అయ్యింది ప్రియా. ఈ సినిమాలో కన్నుకొట్టే ఒక సీన్ తో పాపులర్ అయ్యింది. కాగా... తాజాగా ఈ ముద్దుగుమ్మ పోస్ట్ చేసిన ఫోటోలు మతిపోగొడుతున్నాయి. ప్రకృతి ఒడిలో వయ్యారాలు ఒలకబోస్తూ ఫోటోలకు ఫోజులిచ్చింది ప్రియా ప్రకాష్.

యంగ్ హార్ట్స్ హ్యాక్ చేస్తున్న రారాణి..

హాట్ హాట్ ఫోజులతో బ్యూటీ ట్రీట్..కృతి..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 19: ఉప్పెన సినిమాతో కుర్రకారు కలల రాకుమారిగా మారిపోయింది ఈ బ్యూటీ. ఈ అమ్మడు ఎవరో కాదు అందాల తార కృతిశెట్టి.ఈ అమ్మడి గురించి స్పెషల్ గా చెప్పాల్సిన అవసరం లేదు. ఎప్పుడు సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఈ బ్యూటీ షేర్ చేసిన తాజా ఫొటోస్ కు పోరగాళ్లు ఉక్కిరిబిక్కిరి అయిపోతున్నారు.

చూసి మురవాలె.....

టాప్ లేపిన "తమన్నా".. మీరు చూసి తట్టుకోగలరా..?

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 19:
16 ఏళ్లు క్రితం ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఇప్పటికీ తనదైన అందంతో క్రేజీ ఆఫర్స్ కొట్టేస్తూ వరస సినిమాలతో దూసుకుపోతున్న అందాల ముద్దుగుమ్మ మిల్కీ బ్యూటీ తమన్నా. భాషతో సంబంధం లేకుండా చేతి నిండా సినిమాలతో ఫుల్ బిజీగా ఉంటీ తమన్నా. ఈ అమ్మడు తాజాగా షేర్ చేసిన ఫొటోస్ చూసి గొంతు తడి చేసుకుంటున్నారు కుర్రకారు.. ఈ హాట్

ఆకాశం నుంచి దిగొచ్చిన మెరుపుతీగలా..

మెరిసిపోతున్న ప్రణీత..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 19: ఏం పిల్లో.. ఏం పిల్లడో చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అయింది అందాల నటి ప్రణీత. మొదటి సినిమాతోనే అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. దీని తర్వాత సిద్దార్ద్ కు జోడి బావ సినిమాలో నటించింది. పవన్ కల్యాణ్ నటించిన అత్తారింటికి దారేది చిత్రంతో మంచి గుర్తింపు వచ్చింది. తర్వాత జూనియర్ ఎన్టీఆర్ రభస, పాండవులు పాండవులు తుమ్మెద, బ్రహ్మోత్సవం, రామ్ హలో గురు ప్రేమకోసమే వంటి చిత్రాల్లో నటించింది. చివరిగా తెలుగులో ఎన్టీఆర్ బయోపిక్‌లో కృష్ణ కుమారి పాత్రలో నటించింది ఈ భామ.

నేపాల్‌లో ఆదిపురుష్‌పై వివాదం..

భారత్ సినిమాలపై ఖాట్మాండ్‌లో నిషేధం

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 19: పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా తెరకెక్కిన 'ఆదిపురుష్' చిత్రాన్ని వివాదాలు వెంటాడుతూనే ఉన్నాయి. చిత్రంలో డైలాగ్స్‌తో పాటు ప్రజెంటేషన్ పై విమర్శలు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమాను బ్యాన్ చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే సినిమాకు వ్యతిరేకంగా ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైన విషయం తెలిసిందే. కాగా, ఈ చిత్రంపై నేపాల్ లోనూ వివాదం తలెత్తింది. సీత.. నేపాల్ లో పుడితే, సినిమాలో మాత్రం భారత్ లో పుట్టినట్లు చూపించారంటూ అక్కడి అధికారులు మండిపడుతున్నారు. ఈ వివాదంపై నేపాల్ రాజధాని ఖాట్మాండ్ మేయర్ బలెన్ షా స్పందించారు.

'ఆదిపురుష్'తో పాటు ఇండియన్ సినిమాలన్నింటినీ సోమవారం నుంచి ఖాట్మాండ్‌లో నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. సీత జన్మించిన ప్రాంతానికి సంబంధించిన అభ్యంతరకర సందేశాన్ని తొలగించాలని చిత్ర యూనిట్ ని మూడు రోజుల క్రితం కోరినట్లు తెలిపారు. సంబంధిత సన్నివేశాన్ని మార్చకపోతే కాఠ్ మాండూ మెట్రోపాలిటిన్ సిటీలో ఏ హిందీ చిత్రం ప్రదర్శితమయ్యే అవకాశం ఉండదని తెలిపారు. అయినప్పటికీ చిత్ర యూనిట్ అభ్యంతకరకర పదాలను ఇంకా తొలగించనందున జూన్ 19 (సోమవారం) నుంచి ఖాట్మాండ్ మెట్రోపాలిటన్ పరిధిలోని థియేటర్లలో

'ఆదిపురుష్' సహా అన్ని హిందీ చిత్రాలను నిషేధిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించినట్లు చెప్పారు. ఈ నిషేధం ఖాట్మాండ్ ప్రాంతానికే పరిమితమవుతుందని తెలిపారు.

పుట్టబోయే

బిడ్డ కోసం ఉపాసన కీలక నిర్ణయం..!

అదేందో ప్రకటించిన మెగా కోడలు..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 19: అపోలో మేనేజింగ్ డైరెక్టర్స్?లో ఒకరిగా కొనసాగుతున్న ఉపాసన.. ఇటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ పాల్గొంటుంటారు. అంతేకాకుండా.. చెర్రీతో కలిసి సినిమా ఈవెంట్లలో సందడి చేస్తుంటారు. అంతేకాకుండా.. అటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్?గా ఉంటారు. కేవలం ఫ్యామిలీ విషయాలే కాకుండా.. ప్రజలకు అవసరమైన అంశాలు.. ఆరోగ్యానికి సంబంధించిన విషయాలను సైతం నెట్టింట షేర్ చేసుకుంటారు. ఇదిలా ఉంటే.. త్వరలోనే చరణ్, ఉపాసన తల్లిదండ్రులు కాబోతున్న సంగతి తెలిసిందే. దాదాపు పెళ్లైన 10 సంవత్సరాల తర్వాత ఉపాసన తల్లికాబోతుండడంతో వారసుడి కోసం మెగా ఫ్యామిలీ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో జూన్ 14న చరణ్, ఉపాసన పెళ్లి రోజు. వీరి వివాహం జరిగి ఇప్పటివరకు 11 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఉపాసన తన సోషల్ మీడియా ఖాతాలలో ఓ వీడియో షేర్ చేసారు. తాజాగా షేర్ చేసిన వీడియోలో స్టెమ్ సెల్ బ్యాంకింగ్ .. అంటే.. పుట్టబోయే బిడ్డకు సంబంధించిన కోర్డ్ బ్లడ్?ను దాచుకుంటున్నట్లు తెలిపింది. స్టెమ్ సెల్ బ్యాంకింగ్ లో పుట్టిన బిడ్డకు సంబంధించిన బొడ్డు తాడును దాచుకోవడం వలన పెద్దయ్యాక వారికేమైనా ఆరోగ్యపరమైన సమస్యలు వచ్చినప్పుడు వాటి చికిత్సకు బొడ్డు తాడును ఉపయోగిస్తారని తెలిపింది. ఇక ఇదే విషయాన్ని గతంలో మహేష్ బాబు సతీమణి నమ్రత సైతం ప్రస్తావించారు. తమ పిల్లలద్దిరీ విషయంలో ఈ జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. మన దేశంలో ఈ స్టెమ్ సెల్ బ్యాంకింగ్ గురించి కొన్నేళ్ల నుంచి ప్రజల్లో అవగాహన పెరుగుతోంది. అయితే కాస్త ఖర్చుతో కూడుకున్నది కావడంతో కొంత మందికి మాత్రమే పరిమితమవుతోంది.

సాక్షీ వైద్య బర్త్‌డే స్పెషల్..

గాండీవధారి అర్జున సిన్మా రొమాంటిక్ పోస్టర్ రిలీజ్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 19: రెండు నెలల క్రితం విడుదలైన ఏజెంట్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది సాక్షీ వైద్య. నిజానికీ ఈ సినిమా టీజర్‌లో వైల్డ్ సాలే అనే డైలాగ్‌తో యూత్‌లో మంచి అటెన్షన్ క్రియేట్ చేసింది. ఏజెంట్ ఫలితం పక్కన పెడితే సాక్షీ నటనకు మంచి మార్కులే పడ్డాయి. ఆమె పాత్రకు అంతగా స్కోప్ లేకపోయినా.. రోల్‌కు తగ్గట్టు ది బెస్ట్ పర్‌ఫార్మెన్స్ ఇచ్చింది. ఇక ప్రస్తుతం ఈ బ్యూటీ వరుణ్‌తేజ్‌తో కలిసి గాండీవధారి అర్జున సినిమా చేస్తుంది. ఇక సోమవారం ఈ బ్యూటీ బర్త్‌డే సందర్భంగా మేకర్స్ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేసారు. వరుణ్‌తేజ్, సాక్షీ వైద్య రొమాంటిక్ మూడ్‌లో ఉన్న పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఇప్పటికీ ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్‌లు తప్పితే గ్లింప్స్‌లు గట్రా ఒక్కటి రాకపోయినా.. పలు మేకింగ్ వీడియోలు సినిమాపై ఎక్కడలేని అంచనాలు క్రియేట్ చేశాయి. గరుడవేగ లాంటి స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్‌తో ప్రవీణ్ ఈ సినిమా రూపొందిస్తున్న క్లారిటీ వచ్చేసింది.యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వరా సినీ చిత్ర బ్యానర్‌పై బీవిఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నాడు.

ట్రెండీ వైట్ డ్రెస్‌లో.. పోరగాళ్లకు కునుకు లేకుండా చేస్తున్న

ప్రియా ప్రకాష్ వారియర్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 19: మలియాళంలో వచ్చిన ఒరు ఆధార్ లవ్ అనే చిత్రంతో వెండితెరకు పరిచయం అయ్యింది ప్రియా ప్రకాష్ వారియర్.

ఈ చిత్రంలో తన ఎక్స్‌ప్రెషన్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. తెలుగులో నితిన్ చెక్, తేజ సజ్జ ఇష్క్ చిత్రాల్లో నటించింది ఈ భామ. ఈ రెండు అంతగా ఆకట్టుకోలేకపోయాయి. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

జీవితంలో ఏదీ శాశ్వతం కాదు.. మట్టిలో కలవడం తప్ప!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 19: ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ రాకేష్ మాస్టర్ హఠాన్మరణం టాలీవుడ్‌లో తీవ్ర విషాదాన్ని నింపింది. గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతోన్న ఆయన ఆదివారం (జూన్ 18) గాంధీ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. రాకేష్ మాస్టర్ మరణవార్తతో ఆయన కుటుంబ సభ్యులు, సన్నిహితులు, స్నేహితులు శోక సంద్రంలో మునిగిపోయారు. పలువురు సినీ ప్రముఖులు సైతం ఆయనకు నివాళి అర్పించారు. కాగా.. "ఇల్లు, దుస్తులు, శరీరం జీవితంలో ఇవేమీ శాశ్వతం. బూడిద కావడం, మట్టిలో కలవడం మాత్రం శాశ్వతం అని తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూయలో రాకేశ్ మాస్టర్ అన్నారు. కొరియోగ్రాఫర్‌గా కెరీర్ మొదలుపెట్టి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న రాకేశ్ మాస్టర్ అలియాస్ రామారావు (53) ఆదివారం సాయంత్రం మరణించిన సంగతి తెలిసిందే! దాదాపు 1500 పాటలకు నృత్యరీతుల్ని సమకూర్చిన ఆయన ఆకస్మిక మరణంతో చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. వేణు, రవితేజ, ప్రభాస్, రామ్ వంటి హీరోల పాటలకు ఆయన కొరియోగ్రఫీ అందించారు. కొంత కాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్నా సోషల్ మీడియా, యూట్యూబ్ ఇంటర్వ్యూల ద్వారా అభిమానులకు టచ్‌లోనే ఉన్నారు. ఆయన ఇచ్చిన ఎన్నో ఇంటర్వ్యూలు వివాదస్పదమయ్యాయి. ఆయన్ని అభిమానించే వారు ఆ వీడియోలను షేర్ చేస్తూ, జ్ఞాపకాల్ని గుర్తు చేసుకుంటున్నారు. గతంలో పలు ఇంటర్వ్యూల్లో రాకేశ్ మాస్టర్ చెప్పుకొచ్చిన ఆసక్తికర విషయాలివి...

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838